TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 99 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.03.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## పెద్దలను వదిలి పేదలపై ‘ హైడ్రా’ జులుం




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పెద్దల జోలికి వెళ్లకుండా కేవలం పేదలపై అరాచకాలకు పాల్పడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన హైడ్రా అరాచకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 రోజుల్లో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుందనీ, బాధ్యతతో హైడ్రా బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గత కేసీఆర్ పాలనలో నగరం నిర్మాణాలతో నిండిపోయిందని గుర్తుచేశారు. సచివాలయం, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, 42 ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు బీఆర్ఎస్ ప్రభుత్వమే నిర్మించిందని తెలిపారు. రేవంత్ రెడ్డి సర్కారు వచ్చాక ఒక్క నిర్మాణం చేపట్టలేదని తెలిపారు. పేదల ఇండ్లను అత్యంత దయనీయంగా కూల్చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలను మాత్రం వదిలేస్తున్నదని విమర్శించారు. ''రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెరువును పూడ్చి ఇల్లు కట్టారు. మరో మంత్రి వివేక్ కూడా హిమాయత్ సాగర్ చెరువు వద్ద ఇల్లు కట్టుకున్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చెరువు మధ్యలోనే ఇల్లు కట్టుకున్నారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చెరువులోనే ఇల్లు కట్టుకున్నారు. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ లోపల ఇల్లు కట్టుకున్నారంటూ '' వీరికి నోటీసులు ఇచ్చే ధైర్యం హైడ్రా చేస్తుందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి గాజులరామారంలో ఉన్న 11 ఎకరాలకు ప్రభుత్వమే అండగా ఉందని కేటీఆర్ ఆరోపించారు. యుపీలో బుల్డోజర్ తన శరీరంపై నుంచే వెళ్లాలని అడ్డుకుంటున్న రాహుల్ గాంధీ తెలంగాణలో పేదల ఇండ్లపైకి బుల్డోజర్ వెళ్లకుండా రేవంత్ రెడ్డికి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. తప్పు జరిగితే కూలగొట్టడం తప్పనీ, రెగ్యులరైజ్ చేయాలన్న రేవంత్ రెడ్డి ఇప్పుడెందుకు కూలగొడుతున్నారని ప్రశ్నించారు.

ప్రజలు చరమగీతం పాడుతారు కాంగ్రెస్‌కు కేటీఆర్ హెచ్చరిక

మణుగూరు పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేసి దహనం చేసిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గుండాల రాజ్యం, రౌడీయిజం పెరిగిపోయిందని మండిపడ్డారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే కేటీఆర్ ఆ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావుతో ఫోన్‌లో మాట్లాడారు. 60 లక్షల మంది బీఆర్ఎస్ కుటుంబమంతా మణుగూరు పార్టీ శ్రేణులకు తోడుగా ఉంటుందనీ, ధైర్యంగా ఉండాలని కోరారు. త్వరలోనే మణుగూరును సందర్శిస్తానని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రౌడీ మూకలకు, వారి అరాచకత్వానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ తెచ్చిన రౌడీల రాజ్యం, అరాచకత్వానికి చరమగీతం పాడే రోజు దగ్గర్లో ఉందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సైన్యంపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

భారత సైన్యంపై చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అవి నీచమైన కామెంట్స్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత ఆర్మీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి కోసం ఆర్మీని రేవంత్ రెడ్డి వాడుకుంటున్నారని మండిపడ్డారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి మనలను సురక్షితంగా ఉంచడం వల్లే రాజకీయాలు చేసుకోగలుగుతున్నామని గుర్తుచేశారు. సరిహద్దుల్లో సైన్యం వల్లే అందరం హాయిగా కుటుంబాలతో జీవించగలుగుతున్నామని తెలిపారు. పాకిస్తాన్‌ను ఏ ఉద్దేశంతో పొగుడుతున్నారు? అని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు.

## ఆస్తుల కంటే అప్పులే ఎక్కువ




న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ: భారతీయ కుటుంబాలు ఆస్తులు సృష్టించటం కంటే వేగంగా అప్పులు పెంచుకుంటున్నాయి. అంటే.. పొదుపు కంటే ఖర్చు, అప్పు ఆధారిత జీవన శైలి పెరుగుతోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజా గణాంకాలు ఈ విషయాన్ని తెలియజేస్తున్నాయి. ఆర్బీఐ డేటా ప్రకారం.. భారతీయ కుటుంబాల వార్షిక రుణభారం 2019-20 నుంచి ఇప్పటి వరకు ఆస్తుల కంటే వేగంగా పెరిగింది. 2019-20లో కుటుంబాల అప్పులు రూ.7.5 లక్షల కోట్లు ఉన్నాయి. 2024-25లో మాత్రం అవి రూ.15.7 లక్షల కోట్లకు ఎగబాకాయి. అంటే రుణాల పెరుగుదల 102 శాతంగా ఉన్నది. అదే సమయంలో కుటుంబాల ఆస్తులు మాత్రం 48 శాతమే పెరుగుదలను నమోదు చేశాయి. అంటే.. 2019-20లో భారత కుటుంబాలు తమ ఆర్థిక ఆస్తులలో రూ.24.1 లక్షల కోట్లను జోడించగా.. 2024-25 నాటికి అది రూ.35.6 లక్షల కోట్లుగా నమోదు చేశాయి.

2019లో అప్పులు జీడీపీలో 3.9 శాతంగా ఉన్నాయి. అయితే 2024-25లో అది 4.7 శాతానికి పెరిగింది. 2023-24 ఇది 6.2 శాతంగా నమోదైంది. 2019-20లో భారతీయ కుటుంబాలు జీడీపీలో 12 శాతం మేర ఫైనాన్షియల్ అసెట్స్ (ఆర్థిక ఆస్తులు)ను సృష్టించాయి. అయితే అది 2024-25 నాటికి 10.8 శాతానికి తగ్గటం గమనార్హం.భారతీయ కుటుంబాల పొదుపు పద్ధతులు, పెట్టుబడులు పెట్టే విధానాలు మారుతున్నాయి. ఇప్పటికీ బ్యాంకు డిపాజిట్లు కుటుంబాల పొదుపులో ప్రధానమైనవిగా ఉన్నాయి. వాటి వాటా 32 శాతం నుంచి 33.3 శాతానికి స్వల్పంగా పెరిగింద. అయితే మ్యూచువల్ ఫండ్లు భారీగా పెరిగాయి.

వాటి వాటా 2.6 శాతం నుంచి 13.1 శాతానికి ఎగబాకింది. అంటే 2019-20లో భారతీయ కుటుంబాలు రూ.61,686 కోట్లు పెట్టుబడులుగా పెట్టగా.. 2024-25లో అది రూ.4.7 లక్షల కోట్లకు ఎగబాకింది. అంటే ఏకంగా 655 శాతం వృద్ధి నమోదైంది.

మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే అలవాటు వేగంగా పెరుగుతోందనీ, ఇది భారతీయులలో ఆర్థిక అవగాహనకు పెరుగుతున్న సూచనగా నిపుణులు చెప్తున్నారు. ఇక భారతీయ కుటుంబాలలో నగదు పొదుపులు తగ్గాయి. నగదు చేతిలో ఉంచుకోవడం (కరెన్సీ హౌల్డింగ్) వాటా 11.7 శాతం నుంచి 5.9 శాతానికి పడిపోయింది. ఇక బీమా, పింఛన్, షేర్లు, చిన్న పొదుపులు వంటి ఇతర రంగాల్లో మాత్రం పెద్ద మార్పులు లేవు.

## ఆర్ఎంపీ క్లినిక్‌లకు ఎంబీబీఎస్ సర్టిఫికెట్లు!




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: క్లినిక్‌లకు గ్రేటర్ హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్. రోజుకో చోట, గల్లికో క్లినిక్ వెలుస్తుండటం గమనార్హం. ఇక్కడ పని చేసేవారికి చదివిన కోర్సుతో సంబంధం లేకుండా ఉంటోంది. ఒక కోర్సు చదివి.. మరో కోర్సుపై ప్రాక్టీస్ చేస్తున్న పరిస్థితి నెలకొంది. నగరంలో సగానికిపైగా క్లినిక్‌లలో ఇలాంటి వ్యవహారమే నడుస్తో ంది. దొరికితే దొంగ.. దొరక్కపోతే దొర అనే తరహాలో పరిస్థితులు ఉన్నాయి. వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నా.. పెద్దగా ఫలితం లేకపోగా.. వరుసగా తెలంగాణ వైద్య మండలి చేస్తున్న తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

విచ్చలవిడిగా క్లినిక్‌లు

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో విచ్చలవిడిగా క్లినిక్‌లు వెలుస్తున్నాయి. చవివిన కోర్సు ఒకటైతే ప్రాక్టీస్ మరో కోర్సుపై చేస్తున్నారు. ఓ డాక్టర్ నగరంలో న్యూరాలజీ క్లినిక్ పేరిట వైద్యం అందిస్తున్నారు. ఈ డాక్టర్ ఎండీ బయోకెమిస్ట్రీ కోర్సు పూర్తి చేసినట్టు తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్టర్ అయ్యి ఉంది. కానీ న్యూరాలజీ క్లినిక్‌ను నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధిం చిన కోర్సు, కనీసం జనరల్ మెడిసిన్ వంటి పీజీ కోర్సులేవీ వారు చేయలేదు.

యథేచ్ఛగా న్యూరాలజీ పేషెంట్లకు చికిత్స అందించేస్తున్నారు. పైగా వారు పని చేసే ప్రదేశంలో డిస్ ప్లే బోర్డులో పీజీడీజీఎమ్ (జీరియాట్రిక్స్) అని పొందుపర్చడం గమనార్హం. ఈ పీజీ కోర్సుతో సూపర్ స్పెషాలిటీ విభాగంలో న్యూరాలజీకి చికిత్స చేయడం నిబంధనలకు విరుద్ధం. మెడికల్ గైడ్‌లైన్స్ ప్రకారం తాము చదివిన కోర్సు, చేసే చికిత్సకు సంబంధించిన స్పష్టమైన బోర్డును వారు పని చేస్తున్న ప్రదేశాల్లో ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. ఈవేమీ జరగడం లేదు. ఇలాంటి క్లీనిక్స్‌పై ఇప్పటికే ఆయా జిల్లాల డీఎంఅండ్‌హెచ్‌వోలకు ఫిర్యాదులు కూడా అందినట్టు సమాచారం.

కోర్సుకు, చికిత్సకు సంబంధం లేదు

మెడికల్ కౌన్సిల్ తనిఖీల్లో అధికారులకు విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నగరంలోని కొన్ని ప్రయివేటు క్లీనిక్‌లలో అర్హత లేని డాక్టర్లు వైద్యం అందిస్తుండగా, మరికొన్ని చోట్ల కోర్సుకు, అందిస్తున్న చికిత్సకు అసలు సంబంధం ఉండటం లేదని తేలింది. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 550 హాస్పిటల్స్‌పై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా.. అందులో సింహభాగం గ్రేటర్ నుంచే ఉండటం గమనార్హం. ఆర్ఎంపీలు నిర్వహిస్తున్న క్లీనిక్స్‌కు అనుమతి కోసం కొందరు ఎంబీబీఎస్ డాక్టర్లు వారి సర్టిఫికెట్లను రెంటుకు ఇస్తున్నారు.

ఇలా ఆర్ఎంపీకి ఎంబీబీఎస్ వైద్యులు సహకరించడం రూల్స్ బ్రేక్ చేయడమే అవుతుంది. ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని ఓ క్లీనిక్‌లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం తనిఖీలు నిర్వహించగా.. అర్హత లేని ఆర్ఎంపీపై ఎన్ఎంసీ యాక్ట్ 34, 54 ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, సహకరించిన ఎంబీబీఎస్ డాక్టర్‌కు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. కొన్ని రోజుల నుంచి మెడికల్ కౌన్సిల్ తనిఖీలు నిర్వహిస్తున్నా.. కొన్ని క్లీనిక్స్‌కు ఎలాంటి భయం లేకుండా పోయింది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూనే తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి.

వెలుగులోకి విస్తుపోయే నిజాలు

గ్రేటర్ హైదరాబాద్‌లో చాలా మంది ఎంబీబీఎస్ వైద్యులు ఆర్ఎంపీల క్లీనిక్‌లకు అనుమతుల కోసం వారి సర్టిఫికెట్లను అద్దెకు ఇస్తున్నట్టు మెడికల్ కౌన్సిల్‌కు ఫిర్యాదులు అందుతున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ఇలాంటి క్లీనిక్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఒక కోర్సు చేసి మరో విభాగానికి సంబంధించిన వైద్యం అందిస్తుండటంతోపాటు సూపర్ స్పెషాలిటీ చికిత్స ఇవ్వడం గమనార్హం. ఇలాంటిది అత్యంత ప్రమాదకరమనీ, ప్రజలను మోసం చేసేందుకు కొందరు డాక్టర్లు ఇలాంటి ట్రిక్స్‌ను ఎంపిక చేసుకోవడం ఆశ్చర్యంగా ఉందని కొందరు సీనియర్ వైద్యులు చెబుతున్నారు. రాష్ట్ర రాజధానిలో ఇంత నిర్లక్ష్యంగా వైద్యం అందించడాన్ని సర్కార్ సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని సీనియర్ వైద్యులు కోరుతున్నారు.

## విశ్వవిజేతగా భారత మహిళల జట్టు




ముంబయి :అమృత్ తెలంగాణ: భారత మహిళా క్రికెట్‌లో కొత్త చరిత్ర మొదలయింది. స్వదేశంలో జరిగిన ప్రపంచకప్ ఫైనల్‌లో భారత అమ్మాయిలు అదరగొట్టారు. తుదిపోరులో దక్షిణాఫ్రికాపై 52 పరుగులతో ఘన విజయం సాధించారు. తొలిసారి వన్డే ప్రపంచకప్‌ను కైవశం చేసుకున్నారు. ఇప్పటికి రెండు సార్లు ఈ కప్‌లో ఫైనల్‌లో విఫలం చెందినా, మూడోసారి టైటిల్‌ను పట్టేశారు. సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై రికార్డు విజయం సాధించి ఫైనల్‌కు దూసుకొచ్చిన భారత్ ఫైనల్లోనూ అదే జోరు ప్రదర్శించింది. బ్యాట్‌తో, బంతితోనూ రాణించి విశ్వ విజేతలుగా ఆవిర్భవించారు. ముందుగా టాస్ ఓడిన బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. అనంతరం దక్షిణాఫ్రికాను 45.3 ఓవర్లలో 246 పరుగులకే ఆలౌట్ చేశారు. భారీ లక్ష్య ఛేదనను సఫారీలు నిదానంగా ప్రారంభించారు. దీంతో తొమ్మిది ఓవర్లకు 51 పరుగులు చేశారు. తరువాత ఓవర్లలోనే ఓపెనర్ తజ్మిన్ బ్రిట్స్ (23) రనౌటయింది. అయితే మరో ఓపెనర్ లౌరా వోల్వార్డ్ (101) ఒంటరి పోరాటం చేసింది. వరసగా వికెట్ల పడుతున్న మరోవైపు ధాటిగా ఆడింది. అయితే సెంచరీ తరువాత ఆమె నిష్క్రమించింది. తరువాత అనెరి డెర్క్‌నెస్ (35) కొద్దిసేపు పోరాటం చేసింది. ఆమె తరువాత దక్షిణాఫ్రికా పోరాటం ముగిసింది. మ్యాచ్ భారత్ సొంతమయింది.

నవీ ముంబైలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కావాల్సిన ఈ మ్యాచ్ వర్షం కారణంగా రెండు గంటలు ఆలస్యంగా మొదలైంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. ఓపెనర్ షెఫాలీ వర్మ (87, 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీని చేజార్చుకుంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (58, 58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (45, 58 బంతుల్లో 8 ఫోర్లు) రాణించారు. చివర్లో రిచా ఘోష్ (34, 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడింది. జెమీమా రోడ్రిగ్స్ (24), హర్మన్‌ప్రీత్ కౌర్ (20), అమన్‌జ్యోత్ కౌర్ (12) తక్కువ స్కోరుకే పరిమితమయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అయబొంగా ఖాకా 3, మ్లాబా, క్లో ట్రయాన్, నడిన్ డి క్లెర్క్ ఒక్కో వికెట్ తీశారు.

## ఫామ్‌హౌస్ కేరాఫ్ రేవ్‌పార్టీ

రంగారెడ్డి . అమృత్ తెలంగాణ: ఫామ్‌హౌస్‌లు అసాంఘీక కార్యకలపాలకు కేరాఫ్‌గా మారుతున్నాయి. వీకెండ్ వచ్చిందంటే చాలు.. రేవ్, ముజ్రా పార్టీలకు అడ్డాలు అవుతున్నాయి. నగర శివారు ప్రాంతాల్లోని ఫామ్‌హౌస్‌ల్లో ప్రత్యేక ఈవెంట్ల పేరుతో యువతకు గాలం వేస్తున్నారు. విదేశీయులతో చిందులు, విందులు ఏర్పాటు చేస్తూ.. సొమ్ము చేసుకుంటున్నారు. అన్‌లైన్‌లో ప్రత్యేక పేజీలు నిర్వహిస్తూ.. యువతను ఏకం చేసి.. పార్టీలు నిర్వహిస్తున్నారంటే.. పరిస్థితి ఏ తీరుగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పెద్దమొత్తంలో ఫామ్‌హౌస్‌లు ఉండటం, వాటిల్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడం పరిపాటిగా మారింది. అయితే అడపదడపా పోలీసులు దాడులు నిర్వహించి, పలువురిని అరెస్టు చేస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో కట్టడి చేయలేని పరిస్థితి ఉంది. రేవ్, ముజ్రా పార్టీలకు కేరాఫ్‌గా మారిన ఫామ్‌హౌస్‌లపై ప్రత్యేక కథనం. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సుమారు వెయ్యికి పైగా ఫామ్‌హౌస్‌లు ఉన్నాయి. ఇందులో అత్యధికంగా మొయినాబాద్‌లో సుమారు 500 వరకు ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. మొయినాబాద్ ప్రాంతం 111 జీవో పరిధిలో ఉండటంతో ఇక్కడ పెద్ద, పెద్ద నిర్మాణాలు చేపట్టేందుకు అవకాశం లేకపోవడంతో ఈ ప్రాంతం మొత్తం ఫామ్‌హౌస్‌లకు అడ్డాగా మారింది. ఈ ప్రాంతంలో మొదట్లో సినీ ఇండస్ట్రీకి చెందిన కొంత మంది ప్రముఖులు ఖాళీ సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారు. విశ్రాంతి భవనాలు కాస్తా.. అసాంఘీక కార్యకలపాలకు అడ్డాగా మారాయి. ప్రస్తుతం మొయినాబాద్ ప్రాంతంలో వ్యాపారం నేపథ్యంలోనే ఫామ్‌హౌస్‌లు నిర్మిస్తున్నారు.

# జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక కఠిన తనిఖీలు





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : 64 వాహనాలు సీజ్.. మైనర్ తల్లి తండ్రులను కలిపి 65 మందికి కౌన్సిలింగ్ మోటారు వాహన చట్టం ప్రకారం మైనర్ వాహన బాధ్యత తల్లిదండ్రులదే / జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరిక జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల, ఆదేశాల మేరకు ఈరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ డ్రైవ్‌లో మొత్తం 64 మైనర్ డ్రైవింగ్ వాహనాలు సీజ్ చేయబడినవి. మైనర్లు మరియు వారి తల్లిదండ్రులు కలిపి మొత్తం 65 మందికి స్థానికంగా కౌన్సిలింగ్ నిర్వహించారు.అంతే కాకుండా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 45 వాహనాలకు రూ.11,295 విలువైన పెండింగ్ చలానాలను వసూలు చేశారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం మైనర్ల వాహన నిర్వహణకు వాహన యజమాని (తల్లిదండ్రుల)దే బాధ్యత అని %ూనూ% లు హెచ్చరించారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు పూర్తి బాధ్యతను తీసుకోవాలని వారు సూచించారు. ఈ తనిఖీల్లో నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్,ఇన్‌స్పెక్టర్లు, అన్ని స్టేషన్ల %ూనూ% లు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ హాస్పిటల్ క్రిటికల్ కేర్ మెటీరియల్ సర్జికల్ పీడియాట్రిక్ అదిలాబాద్ వారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శ్రీకృష్ణ హాస్పిటల్ క్రిటికల్ కేర్ మెటీరియల్ సర్జికల్ పీడియాట్రిక్ అదిలాబాద్ వారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా అదిలాబాద్ హౌపట్టణంలోని జిల్లా వయోవృద్ధుల సమాఖ్య కార్యాలయంలో ఆదివారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా పాల్గొన్నారు. ఉచిత ఆరోగ్య శిబిరం శ్రీకృష్ణ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ క్రాంతి కుమార్ (MD, ఫిజీషియన్), డాక్టర్ రజిత (MS, గైనకాలజిస్ట్) ఆధ్వర్యంలో నిర్వహించారు. వయోవృద్ధులకు షుగర్, బ్లడ్ ప్రెషర్ తదితర ఆరోగ్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరానికి వయోవృద్ధుల సమాఖ్య అధ్యక్షులు డా. దేవదాసు దేశ్ పాండే అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ, వయోవృద్ధులు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పెద్దవాళ్లు ప్రతి ఇంటికి ధైర్యం, ఆధారం. పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల ప్రేమ, పర్యవేక్షణతో ఉండి వారికి ఎల్లప్పుడూ అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సీనియర్ సిటిజన్ల సమాఖ్య సభ్యులు ఎం. గంగాధర్, రామ్ కులకర్ణి, పళ్ళ సత్యనారాయణ, కే. శివన్న, నీలా కిషన్, భాస్కర్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం పలికిన అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఆదివారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ కు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ స్వాగతం పలికారు. పట్టణంలోని అటవీ వసతి గృహంలో అదనపు కలెక్టర్, న్యాయమూర్తికి పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. న్యాయమూర్తికి స్వాగతం పలికిన వారిలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, ఏఎస్పీ రాజేష్ మీనా, ఆర్డీవో రత్న కళ్యాణి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.



# కరీంనగర్ లో ఎలైట్ హెూటల్ ప్రారంభోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి





ఆల్ఫోస్ నరేందర్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ జగిత్యాల్ ప్రతినిధి న్యూస్ కరీంనగర్ జిల్లాలోని రేకుర్తిలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఎలైట్ హెూటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి ప్రముఖ సినీనటి కేథరిన్ ట్రెసా త్రిష, చత్రపతి ఫేం షఫీ, పుష్ప ఫేమ్ జగదీష్, రంగస్థలం ఫేమ్ మహేష్, దర్శకులు అశోక్ మరియు హెూటల్ నిర్వాహకులు కలిసి ప్రారంభోత్సవంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు / వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి కరీంనగర్ ప్రజానీకానికి అత్యుత్తమ సేవలను అందించి వాణిజ్య ప్రపంచంలో నూతన ఒరవడికి నాంది పలకాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నిర్వహకులు హిరాలాల్ ఉపాధ్యాయ, ప్రవీణ్ కుమార్, చందు, డి.మధుకర్, ఎస్కే వధుద్ మరియు తదితరులు పాల్గొన్నారు

# మెస్రం జాలింశ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ : ఇటీవలే నార్నూర్ మండలం గుంజల (భోజ్జు గూడ) ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మెస్రం జాలింశ గుండె పోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆయన స్వగృహం గుంజాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు . ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు గ్రామస్తులు ఉన్నారు.



# రాహుల్ గాంధీ వేషధారణతో ఆకట్టుకున్న బాలుడు....



రాహుల్ గాంధీ వేషధారణలో విద్యార్థి

నిర్మల్ జిల్లా ముధోల్ నవంబర్ 2 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మనుమడులి ఇటీవలే హైదరాబాద్ పట్టణము లోని గచ్చిబౌలి లో ఉన్న Oakridge international school లో విద్యార్థులకు నిర్వహించిన JMUN lol Sabha committee విద్యార్థుల విభాగం నుండి మన ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు నారాయణరావు పటేల్ మనవడు దశరథ్ పటేల్ ఈ పోటీలో పాల్గొని. రాహుల్ గాంధీ వేషదరణ వేయడం జరిగింది. ఆ పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు భారతదేశంలో ఉన్నటువంటి ప్రముఖ రాజకీయ నాయకుల పేర్లతో వేషధారణ వేయడం జరిగింది . అందులో భాగంగా దర్శ్.పటేల్ ఆ పాఠశాలలో అందరికీ ఆకట్టుకోవడం జరిగింది. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుని రాబోయే కాలంలో భావి భారత పౌరులకు స్వచ్ఛమైన పాలన అందించాలని ఉద్దేశంతో రాహుల్ గాంధీ ఎంతో కృషి చేస్తున్నరు కాబట్టి అతనిని ఆదర్శంగా తీసుకొని అతని పేరు మీద ఈ వేషధారణ వేయడం జరిగిందని దర్శ్ పటేల్ తెలపడం జరిగింది.

# గంగా మాతా దేవాలయం లో పుణ్యవచనము పుణ్యత దేవత అర్చనం కుంకుర్చనం పూజా నిర్వహించారు.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి నవంబర్ 02: మెట్పల్లి గంగాపుత్ర సంఘం మెట్పల్లి వారి ఆధ్వర్యంలో మెట్టుపల్లి పెద్ద చెరువు వద్ద గంగా మాత దేవాలయ లో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం రెండవ రోజు ఉదయం హెూమము కర్మణా పుణ్యవచనం స్థాపిత దేవా తర్చనం మంత్రపుష్పం ప్రత్యేక పూజ అనంతరం మహిళలతో కుంకుమ అర్చన కార్యక్రమం వేదమంత్రాలతో మూల మంత్ర హెూమములు సంబర హెూమములు స్వప్నం ధాన్యపల పుష్ప షయ్యాది వాసనం మంగళహారతి కార్యక్రమం ఘనంగా జరిగింది అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. అనంతరం నిర్వాహకులు మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు పర్రె శంకర్ మాట్లాడుతూ మూడు రోజులపాటు ప్రతిష్టా కార్యక్రమం ఉంటుందని సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కళ్యాణం జరుగును అన్నా ప్రసాదము కార్యక్రమం ఉందని ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు రాగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పర్రె శంకర్,గంగపుత్ర సంఘ అధ్యక్షులు ఆర్మూర్ నరేందర్,బెస్త సంఘం అధ్యక్షులుమాన్కాల చిన్నయ్య,ఆర్మూర్ రాజేష్ కుడుముల సాయన్న మాన్కాల పోచయ్య,మగిడి సురేష్, పర్మి నర్సయ్య, ఆర్మూర్ గంగన్న,పారుపల్లి రమేష్,పరిమి లక్ష్మణ్, పారిపెల్లి కిషన్,ఆర్మూర్ రంజిత్,మాన్కాల గంగాధర్,గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ శ్రీనివాస్ ఐపీఎస్ హెూదాలో మొదటిసారి వచ్చిన ఘన స్వాగతం పలికిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి మరియు అంబకటి అశోక్



శ్రీనివాస్ ను శాలువతో సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ అదిలాబాదులోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వాస్తవ్యులైన ఎస్ శ్రీనివాస్ ని కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఐపీఎస్ హెూదాలో మొదటిసారిగా ఆదిలాబాద్ వచ్చిన సైబేవార్ శ్రీనివాస్ కు కాలనీవాసులు శుభాకాంక్షలు తో కూడిన అభినందనలు తెలియజేస్తూ శాలువతో సన్మానించడం జరిగింది శ్రీనివాస్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కాలనీవాసులంతా శుభాకాంక్షలు తెలుపుతూ తమ ఆనందాన్ని మిఠాయిల పంపక రూపం తోపాటు ఫ్లవర్ బొకేలను అందించనైనది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లిఅల్లూరి సంజీవరెడ్డి పోతారెడ్డి శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,రమేష్, మరియు హౌసింగ్ బోర్డ్ తాజామాజీ కౌన్సిలర్ అంబకంటి అశోక్ కుమార్ తో పాటు కాంగ్రెస్ నాయకులు సంజయ్ దూబే,రామారావు, శేఖర్ గౌడ్, అశోక్,కాలనీ వాస్తవ్యులు పాల్గొన్నారు

# అంధకారంలో రాయికల్ బైపాస్ రోడ్డు



రాయికల్: అమృత్ తెలంగాణ: పట్టణంలోని శివాజీ విగ్రహం నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు ఉన్న బైపాస్ రోడ్డులో సెంటర్ లైన్‌లో ఏర్పాటు చేసిన హైమాస్ ట్రీట్ లైట్లు ఆన్ చేయకపోవడంతో రోడ్డంతా చీకటిలో మునిగిపోయింది. రాత్రి వేళల్లో కాలినడకన వెళ్లేవారు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి సిబ్బంది లైట్లు ఆన్ ఆఫ్ చేయడంలో సమయ పాలన పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# రోడ్లకు మరమ్మతులు చేసేది ఎప్పుడు

రాయికల్ :అమృత్ తెలంగాణ: పట్టణ కేంద్రం నుండి మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే తారు రహదారులు గతంలో కురిసిన వర్షాలు,వరదల ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్నాయి.రోడ్లపై గుంతలు, చీలికలు,మట్టి గడ్డలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కానీ సంవత్సరాలుగా ఎలాంటి మరమ్మత్తు పనులు చేపట్టకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. కనీసం ప్రమాద సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.మండల పరిధిలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు ఇరువైపులా కోతలతో ధ్వంసమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు రోడ్లను కప్పేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ప్రమాదాలు సంభవించే పరిస్థితి నెలకొంది.ప్రజలు రోడ్ల మరమ్మత్తు కోసం స్థానిక నాయకులు, అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ స్పందన లభించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రైతులు అధైర్య పడొద్దు

టేకుమట్ల : ఇటీవల కురిసిన భారీ మొంథా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పత్తి, వరి పంట పొలాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. మండలంలోని రాఘవరెడ్డి పేట, అంకుషాపూర్ కుందనపల్లి ,గుమ్మడవెల్లి చలివాగు చుట్టుపక్కల వరి పొలాలు మొంథా తుఫాను వరద ఉధృతికి నీటమునిగి పోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం అధికారులతో గుమ్మడవెల్లి గ్రామాలలో పర్యటించి రైతులను పంటనష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులు ఎవరు అధర్యపడోద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించండి కోరుట్ల డిపో మేనేజర్: మనోహర్.

కోరుట్ల అమృత్ తెలంగాణ అక్టోబర్ 02: కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ప్రజలకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని ఆదివారం విజ్ఞప్తి చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ప్రస్తుతం నాలుగు బస్సులు నడుస్తున్నాయని, కనిగిరి, పామూరు, వింజమూరులకు కూడా నాలుగు సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రయాణికుల సంఖ్య తగ్గితే బస్సులు తగ్గే అవకాశం ఉందని, కాబట్టి ప్రజలు ఆర్టీసీని ఆదరించాలని కోరారు. సంస్థ భద్రత కోసం డ్రైవర్లు, కండక్టర్లకు శిక్షణతో పాటు, బస్సుల్లో అగ్నిమాపక పరికరాలు, అత్యవసర ద్వారాలు వంటి భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.



కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్

# అకాల వర్షానికి నష్టపోయిన పంటల పరిశీలన, అధికారులపై ఆగ్రహం.

## నష్టపరిహారం ఎకరా పది వేలు ఇవ్వాలి : మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి





జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 02: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని బట్టపల్లి పోతారం గ్రామాలలో అధిక వర్షాలతో నేలకొరిగిన పంట పొలాలను,వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి పంట పొలం పరిశీలించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు పంట నష్టపోయిన ఇప్పటికి ఫీల్డ్ విజిట్ చేయడం లేదని దీనితో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు,జిల్లా అధికారులతో ఫోన్ లో మాట్లాడిన జీవన్ రెడ్డి కలెక్టర్ గారు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మీ స్థాయిలో ఫీల్డ్ విజిట్ చేయడం చూశాను అని అన్నారు కానీ గ్రామాలలో అధికారులు జిల్లా అధికారులు పరిశీలన చూసి కూడా గ్రామ స్థాయిలో ఎలాంటి చలనం లేదు అన్నారు,దీనికి కారణం రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులలో సమన్వయం లేకపోవడమే అని అన్నారు ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి తడిసిన ధాన్యం రంగు మారిన మొలకలెత్తిన రైతులకు నష్టం కాకూడదని కొంటామని నష్టపోయిన రైతులకు 10,000 రూపాయల నష్ట పరుహారం ఇస్తామని ప్రకటన చేసిన తర్వాత రైతులలో ఆత్మస్థైర్యం నెలకొంది అని అన్నారు కానీ అధికారుల వ్యవహార శైలితో ఆ నమ్మకం కలగడం లేదు అని అధికారులతో ఫోన్ లో అన్నారు అనంతరం ,సారంగపూర్ మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో పాల్గొన్నారు,పత్రిక సమావేశంలో మాజీ మంత్రి, జీవన్ రెడ్డి మాట్లాడుతూ,చాలా కష్టపడి రైతు పంట పండిస్తే చేతుకు వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాలు అకాల వర్షాలతోని చేతికి వచ్చిన పంట నేలకొరిగిపోవడం దాన్యం కల్లాల లోనే మొలకెత్తడం బాధాకరం,బట్టపల్లిలో దాదాపు 200 ఎకరాలు నెలకొరిగిపోయింది పంట కోయాలన్న ఆ పొలం పదన ఆరడానికి కనీసం వారం పైన పెట్టె పరిస్థితి ఉంది ఎక్కడ కూడా హార్వెస్టర్ నడిచే పరిస్థితి లేదు దాదాపు ఒక ఎకరానికి 5,000 రూపాయలు హార్వెస్టర్ ఖర్చు వచ్చే పరిస్థితి ఉంది సగం పంట నేలకొరిగిపోయింది సగం పంట వచ్చింది కూడా ధాన్యం తడిసి మొలకెత్తడం జరిగింది,రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలన్న భావనతోని ముఖ్యమంత్రి,వ్యవసాయ శాఖ మంత్రి స్పందించి ఎకరా కనీసం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందింప చేయడం జరుగుతుందని ప్రకటింపచేయడం జరిగింది,

ధాన్యం తడిసిన మొలకెత్తిన రంగు మారిన రైతుకు ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని సేకరింప చేయడం జరుగుతుందని పేర్కొన్నారు,క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆలోచన విధానానికి అనుగుణంగా రెవెన్యూ అధికార యంత్రాంగంలో చలనం కనబడుతున్నట్టు కనబడట్లేదు,కలెక్టర్,అదనం కలెక్టర్ రెవెన్యూ కొన్ని ఫీల్డ్ విజిట్ చేశారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# వర్ష కొండలో దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## రైతులు దళారులకు దాన్యం అమ్మి మోసపోవద్దు



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ నవంబర్ 2 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు, రైతు ఉత్పత్తుల కమిటీ చైర్మన్ కుంబల రాజరెడ్డి ఆదివారం వర్షకోండ గ్రామంలో రైతు ఉత్పత్తుల (ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి క్వింటాలుకు ఎ గ్రేడ్ ధర 2320, బి గ్రేడ్ ధర 2300 పొందాలని సూచించారు. ఈ కేంద్రం ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగడంతో పాటు, తాము పండించిన పంటను నేరుగా విక్రయించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.

# రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న అదిలాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ జిల్లా కేంద్రంలోనిస్థానిక తిరుమల క్లాసిక్ గార్డెన్ జరిగిన R&B DE సురేష్ నాయక్ కుమారుని రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన అదిలాబాద్ జిల్లా BRS పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి జోగు రామన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వీరితో పాటు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు..!!

# ఎస్ శ్రీనివాస్ ఐపిఎస్ ఆదిలాబాద్ కు వచ్చిన మర్యాద పూర్వక కలిసిన మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్



ఎస్ శ్రీనివాస్ ఐపిఎస్ ను సన్మానిస్తున్న దృశ్యం



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా హౌసింగ్ బోర్డ్ కాలనీ వాస్తవ్యులైన ఎస్. శ్రీనివాస ఐపీఎస్ గా .పదోన్నతి పొంది మొదటి సారిగా జిల్లా వచ్చిన అయనను ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎకరానికి 10 క్వింటాళ్ల సోయా కొనుగోలు చేయాలి ఎమ్మెల్యే పాయల్ శంకర్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రైతులు పండించిన సోయా పంటను ఎకరానికి 7.6 క్వింటాళ్లు కొనుగోలు చేస్తున్నారని, దాన్ని 10 క్వింటాలు కొనుగోలు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం సోయా కొనుగోలు కేంద్రాన్నీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోళ్లను ఎకరానికి పది క్వింటాలకు పెంచాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫోన్ చేసి రైతుల సమస్యలను విన్నవించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సమస్యలను మానవతా దృక్పథంతో ఆలోచిస్తూ పంటలను ప్రభుత్వాలు మద్దత్తు ధర కు కొనుగోలు చేయాలని కోరారు. గతంలో అధికారంలో ఉన్న నాయకులు అప్పుడు రైతులను పట్టించుకోలేదని, ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినందుకు ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి, అటు కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి అధ్యక్షులు అడ్డి బోజారెడ్డి, మార్కెట్ అధికారి ప్రవీణ్ నాయకులు దయాకర్. అశోక్ రెడ్డి. లాలామున్నా. దశరథ్.గంట సురేష్. విశాల్.ఆకుల ప్రవీణ్. శివ .తదితరులు పాల్గొన్నారు

# మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మన జెండా ఆవిష్కరణ

## ముఖ్య అతిథిగా పాల్గొన్న మాల సంఘం అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్



:జెండా కార్యక్రమంలో పాల్గొన్న మాల సంఘం నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న మాల సంఘం అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్

జిల్లా కమిటీ పిలుపుమేరకు మన ఊరు మన జెండా మన వాడ మన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అదిలాబాద్ పట్టణం నీరటి వాడలో మన జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ.. మాలలంతా ఏకతాటిపై నడవాలని సూచించారు. మన దేవుడు అంబేద్కర్ మాత్రమేనని తెలియజేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన కుటుంబానికి ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నా జాతి జనులను బాగు చేసేదాకా నిద్రపోయేది లేదని కంకణం కట్టుకున్నాడని తెలియజేశాడు. అంబేద్కర్ పై చదువులు చదువుకునే క్రమంలో అగ్రకులాల వారు స్కాలర్షిప్ ను ఆపివేసిన సందర్భంలో రమాబాయి అంబేద్కర్ పిడకలు వేసి వాటిని అమ్మి వచ్చిన డబ్బులను అంబేద్కర్ కి పంపి చదివించడం జరిగిందని తెలియజేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా భారతదేశానికి వచ్చిన సందర్భంలో మొట్టమొదట దీక్షా భూమిని సందర్శించి అంబేద్కర్ కి నివాళులు అర్పించి తర్వాత అక్కడి మట్టిని తన అమెరికా దేశానికి తీసుకొని వెళ్లాడని తెలియజేశారు. ఎందుకంటే అమెరికాలో కూడా అంబేద్కర్ లాంటి గొప్పవారు జన్మించాలని వారి కోరిక. ఆ రోజులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక్కరే అగ్రవర్ణాలతో పోరాడి మనకు అనేక హక్కులను సాధించి పెట్టాడు. ప్రస్తుతం మనం ఎందరో వ్యక్తులం ఎంతో చదువుకొని ఉన్నా కూడా ఏమి చేయలేక పోతున్నాము. కావున మనందరం ఐక్యంగా ఉండి పోరాడితే తప్ప మన హక్కులను సాధించుకోలేము. కావున ఎప్పుడు పిలుపునిచ్చిన అందరూ సంఘటితంగా ముందుకు కదలాలని తెలియజేశారు. నీరటి వాడలో మహిళలందరూ పెద్ద మొత్తంలో జెండా ఆవిష్కరణకు రావడంతో వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్బొబ్బిలి సుధాకర్ జిల్లా కోశాధికారి గంపల ప్రభాకర్ , సీనియర్ నాయకులు సింగరి అశోక్ సార్ , జిల్లా ఉపాధ్యక్షులు చిలుక పొచ్చన్న , జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మర్రి విజయ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎంబడి ప్రదీప్ కోలిపుర అధ్యక్షులు లక్ష్మీ ,నీరటి వాడ అధ్యక్షులు సురేష్ , ప్రధాన కార్యదర్శి సుధాకర్ నీరటి వాడ మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ హెల్త్ క్యాంప్ విజయవంతం



కల్వకుర్తి :అమృత్ తెలంగాణ: సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని, ఐక్యత ఫౌండేషన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామంలో ఆదివారం నిర్వహించిన హెల్త్ క్యాంప్ లో దాదాపు 250 రక్త పరీక్షలను చేయించుకున్నారు. వారికి డాక్టర్లు రక్త నమూనాలను సేకరించి టెస్టులు చేసి వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయి అని రిపోర్టులో ఇచ్చారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం లో ప్రతి పేద కుటుంబానికి ఆరోగ్య భరోసాన్ని కల్పిస్తూ అన్ని గ్రామాలలో మొబైల్ హెల్త్ క్యాప్ ను పెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. హెల్త్ క్యాంపు లతో పాటు కంటి శుక్లాల పరీక్షలు కూడా నియోజకవర్గంలో ఆమనగల్ కల్వకుర్తి వెల్దండ మండల కేంద్రాల్లో నిర్వహించమని డిసెంబర్ 7 మాడుగుల మండల కేంద్రంలో కంటి శుక్లాల పరీక్షలు చేస్తామని ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై తమ కంటి పరీక్షలు చేయించుకోవాలని, రాఘవేందర్ రెడ్డి తెలిపారు

# మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, ఐద్వా వ్యవ స్థాపకుల్లో ఒకరైన మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకమని ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి కొనియాడారు. ఆదివారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణజ్యోతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె 'ది ఫైర్ ఆఫ్ డెఫియెన్స్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరోచిత పోరాటానికి మారుపేరుగా నిలిచిన మల్లు స్వరాజ్యం జీవితాన్ని ప్రపంచమంతా తెలుసుకునేలా ఆమె జీవితం, ఉద్యమ రచనలను ఇంగ్లీష్‌లోకి రావడం ముదావహమన్నారు. ప్రపంచంలో అక్కడక్కడా తలెత్తిన చిన్న చిన్న పోరాట ఘట్టాలను కూడా వందలాది మంది రచయితలు భిన్న కోణాల్లో ఆవిష్కరించి ప్రపంచానికి పరిచయం చేస్తున్నారంటూ మేరీ హ్యారీ జోన్స్ పోరాటాన్ని ఉదహరించారు. ప్రాణాలు కోల్పోయి, కుటుంబాలు ఛిద్రమైన ప్రజల కోసం నిలబడ్డ తెలంగాణ సాయుధ పోరాట వీరుల చరిత్ర నేటి తరానికీ, ప్రపంచానికి పూర్తిగా తెలియకపోవడం పట్ల ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మన గ్రామాల్లో జరిగిన పోరాటం, అందులో మహిళలు, పిల్లల పాత్రలు లిఖితం కావాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. అజ్ఞాతంలో పోరాడిన మల్లు స్వరాజ్యం జనారణ్యంలోనూ పోరాడిందని తెలిపారు. కుటుంబానికి కష్టమొచ్చినా భర్తను పోరాటం నుంచి వెనక్కి రావాలని కోరుకోలేదనీ, కుటుంబ బాధ్యతలన్ని తానే మోసిందని గుర్తుచేశారు. జీవితానుభవం, ఉద్యమానుభవం, సైద్ధాంతిక అవగాహన నుంచి భావ ప్రధానంగా సరళమైన, వ్యవహారిక భాషలో తెగింపుతో సామాన్యుల కోసం నిలబడిన మల్లు స్వరాజ్యం జన నాయకురాలిగా నిలిచిపోయారని గుర్తుచేశారు. ఆమె తుపాకి పట్టినా, నాగలి పట్టినా, పిల్లలను కనిపెంచినా, కుటుంబ భారం మోసినా అన్ని విషయాలను సమన్వయం చేసుకుని జీవించినమహిళగా ఆమె జీవితంలో అందరూ అనుసరిం చాల్సిన, అనుకరించాల్సినవే ఉన్నాయని చెప్పారు.

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి.జ్యోతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చాలామంది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గురించి, ఆ పోరా టంలో మహిళల పాత్ర గురించి తెలుసుకునేందుకు ఆసక్తి చూపిస్తు న్నారని తెలిపారు. మల్లు స్వరాజ్యం కార్యకర్తలను తనతో సమానంగా చూసుకునేదని గుర్తుచేశారు. ఆ చరిత్రను కనుమరుగు కాకుండా ముందుకు తీసుకెళ్లాలని ఆమె సూచించారు. ఐద్వా సహాయ కార్యదర్శి బుగ్గవీటి సరళ మాట్లాడుతూ ఉత్తర భారతదేశ పోరాట ఘట్టాలు తెలుగులోకి వస్తున్నాయనీ, అదే విధంగా స్థానిక పోరాటాలను వారికి తెలుసులే అనువాదాలు ఎక్కువగా జరగాలని ఆకాంక్షించారు. మల్లు స్వరాజ్యం జీవితం చదివిన ప్రతిసారి ఒక్క విషయం అర్థమై స్ఫూర్తి పొందుతామని తెలిపారు. తోడబుట్టిన అక్కకు ఆస్తిలో వాటా కోసం కొట్లాడిన ఆమె దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ప్రభుత్వంతో పోరాడి మహిళలకు కావాల్సిన ప్రధానమైన ఆరు డిమాండ్లను సాధించారని గుర్తుచేశారు. మనిషిలో చాలా శక్తి ఉంటుందనీ, మల్లు స్వరాజ్యానికి పరిపూర్ణ జీవితమని కొనియాడారు. భూమిక ఎడిటర్ కొండవీటి సత్యవతి పుస్తకాన్ని పరిచయం చేశారు. వయస్సు పెరిగిన ఉత్సాహం తగ్గనీ, ముక్కుసూటిగా మాట్లాడే మల్లు స్వరాజ్యం వ్యక్తిత్వం స్ఫూర్తినిస్తుందని చెప్పారు. అలుపెరగని పోరాట కెరటం, ప్రజలను చదివిన జనం మనిషి, భూస్వాముల దాష్టీకాలకు వ్యతిరేకంగా నిలిచిన భూస్వామి కూతురు, ప్రజలు గుండెల్లో దాచుకున్న గొప్ప నాయకురాలు అని గుర్తుచేశారు.



ప్రజలే బంధువులుగా బతికిన మల్లు స్వరాజ్యం :

మల్లు లక్ష్మి

ముళ్లబాటను ఛేధించుకుంటూ ముందుకెళ్లిన ఆదర్శవంతమైన జీవితం మల్లు స్వరాజ్యానిదని ఐద్వా ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి తెలిపారు. "ఎదురయ్యే సమస్యలతో క్షణం బాధపడ్డ వెంటనే తేరుకుని కార్యాచరణకు పూనుకునేది. తండ్రి, అన్న, భర్త చూపించిన బాటలో భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా నిలబడింది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం తర్వాత జీవితం గడపడానికి అనేక కష్టాలను ఎదుర్కొన్నది. దళితులు, అణగారిన వర్గాల ఇండ్లలో భోజనం చేస్తుందని బంధువులు వెలివేసినా వెనుదిరగలేదు. ప్రజలను బంధువు లుగా భావించింది. నన్ను తల్లిగా, అత్తగా, స్నేహితురాలిగా చదివిం చింది. ప్రోత్సహించింది. అన్ని విధాలుగా అండగా నిలిచింది. బాలికలు ఆత్మరక్షణ శిక్షణ, కుటుంబాలకు కౌన్సిలింగ్ అవసరమని ఎప్పుడూ చెప్పే ది. ఆమె ఆశయాలను కొనసాగిద్దాం. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో ఇప్పటికే ప్రభుత్వానికి మల్లు స్వరాజ్యం పేరుతో ఎకరం స్థలం కేటాయించాలనీ, ట్యాంక్‌బండ్‌పై ఆమె విగ్రహాన్ని ఆవిష్క రించాలని కోరాం.." అని మల్లు లక్ష్మి తెలిపారు. ది ఫైర్ ఆఫ్ డెఫియెన్స్ పుస్తకాన్ని తీసుకురావడానికి అహర్నిశలు పని చేసిన హైదరాబాద్ బుక్ ట్రస్ట్ గీతారామస్వామికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మల్లు స్వరాజ్యం పిలుపుతో ఉద్యమంలోకి వచ్చిన, కలిసి పని చేసిన పలువురు ఆమెతో తమకున్న అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్య క్రమంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.రత్నమాల, సీనియర్ నాయకురాలు డి.ఇందిర, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎమ్. వినోద, రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.శశికళ, వై.వరలక్ష్మి, షబాన బేగం, విమల, బొప్పని పద్మ, లక్ష్మయ్య, గౌరి, విజయమ్మ, రాజలక్ష్మి, ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆడెల్లి పోచమ్మ పున ప్రతిష్టాపన ఏర్పాట్లు

సారంగాపూర్.అమృత్ తెలంగాణ: మండలంలోని ప్రసిద్ధిగాం చిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారి పునః ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమం ఏర్పాట్లను పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్ రెడ్డి ఆలయ ధర్మ కర్తల తో కలసి పరిశీలించారు.రేపు సోమవారం నుండిఈ నెల 7 శుక్రవారం వరకు వేద పండితుల ఆధ్వర్యంలో అడెల్లి శ్రీ మహా పోచమ్మ పునఃప్రతిష్ఠ,రూ.6 కోట్ల 50 లక్షలతో కృష్ణ శిలతో నూతనంగా నిర్మించిన ఆలయం ప్రారంభ కార్యక్ర మానికి ఉమ్మడి జిల్లా లోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు



పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రంలో వేద పండితులు చంద్ర శేఖర్ శర్మ, ఆలయ చైర్మన్ సింగం బోజా గౌడ్,మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి ,మాజీ చైర్మన్లు మాధవ్ రావు,ఉట్ల రాజేశ్వర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దశరథ రాజేశ్వర్,మాజీ స్వర్ణ ప్రాజెక్ట్ ఛైర్మెన్ ఓ.నారాయణ రెడ్డి, ధర్మ కర్తలు మాత మాల దారులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్రం

వీపనగండ్ల :అమృత్ తెలంగాణ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. వనపర్తి జిల్లా వీపన గండ్ల మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పెద్ద రాములు సంస్మరణ సభ ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెస్లీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తీర్మానం చేసిందని తెలిపారు. దాన్ని గవ ర్నర్ ఆమోదం కోసం పంపితే.. ఆయన దాన్ని ఆమో దించకుండా పెండింగ్‌లో పెట్టారని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు బీసీ రిజర్వేషన్లు అమలు కోసం బంద్ చేపడితే బీజేపీ కూడా రాష్ట్రంలో బంద్‌లో పాల్గొనడం బీసీల ను మోసం చేస్తూ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని విమర్శించారు. 42శాతం రిజర్వేషన్లలో ముస్లింలూ ఉన్నారని, అందుకే అమలు చేయడం లేదని గతం లో బండి సంజరు ప్రకటించడం దారుణమన్నారు. ముస్లింలోనూ వెనుకబడ్డ పేదలు ఉన్నారని, వారికీ వాటా ఇవ్వడంలో తప్పులేదని, మతం పేరుతో



రిజర్వేషన్లు అడ్డుకుంటూ ప్రజల మధ్య చిచ్చుపెడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తున్నప్పుడు.. మన రాష్ట్రంలో ఎందుకు అడ్డుపడుతున్నారని ప్రశ్నించారు.

## తమన్నా తళుకు బెళుకులు.. చూస్తూ ఉండిపోవాల్సిందే..!



మిల్కీ బ్యూటీ తమన్నా బాలీవుడ్ మూవీ చంద్ స రోషన్ చెహ్రా సినిమాతో తెరంగేట్రం చేయగా శ్రీ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత రెండేళ్లు తమిళ సినిమాల్లో నటిస్తూ వచ్చిన అమ్మడు మళ్లీ హ్యాపీడేస్ తో తెలుగులో నటించింది. హ్యాపీడేస్ సూపర్ హిట్ అవడంతో తమన్నాకి టాలీవుడ్ లో సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఇక అక్కడ నుంచి ముందు యువ హీరోలతో నటించి ఆ తర్వాత స్టార్ ఛాన్సులు అందుకుంది అమ్మడు. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి దాదాపు 20 ఏళ్ల కావొస్తున్నా ఇప్పటికీ యువ హీరోయిన్స్ కి పోటీ ఇస్తూ వరుస సినిమాలు చేస్తుంది తమన్నా. కేవలం హీరోయిన్ గానే కాదు అమ్మడు స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్ అడ్రెస్ గా మారింది. హీరోయిన్స్ లో కొద్దోగొప్పో డ్యాన్స్ చేస్తూ అలరించే తమన్నాతో జోడీ కట్టేందుకు స్టార్స్ కూడా ఆసక్తి చూపించారు. స్టార్ హీరోలతోనే కాదు సీనియర్ స్టార్స్ తో కూడా తమన్నా జత కట్టింది. చిరంజీఎవి నాగార్జున వంటి స్టార్స్ తో కూడా తమన్నా నటించింది. ఇప్పటికీ ఓ పక్క సీనియర్ ఫస్ట్ బెస్ట్ ఆప్షన్ గా తమన్నా తన సత్తా చాటుతుంది. మరోపక్క యువ హీరోలతో కూడా కలిసి చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తుంది. తెలుగుతో పాటుగా తమిళ హిందీ పరిశ్రమల్లో కూడా తమన్నా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది.

## అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!

ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్‌మెంట్‌లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్‌మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్‌మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్



అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొడ్డు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

## హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృద్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## ది పర్ఫెక్ట్ బోల్డ్ బ్యూటీ..!



శ్రీదేవి కూతురు జాన్వి కపూర్ బోల్డ్ ఇమేజ్ సంపాదించేందుకు బాగానే కష్టపడుతుంది. సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సరే రెగ్యులర్ గా తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో తన మీద ఫోక మిస్ అవకుండా చేస్తుంది. అందుకే రోజు ఒక కొత్త అవతారంలో కనిపిస్తుంది. గ్లామర్ షోలో తనకంటూ ఒక ప్రత్యేక ఉందంటూ ఆమె చేస్తున్న స్కిన్ షో చూస్తేనే అర్ధమవుతుంది. మడి కట్టుక్ కూర్చుంటే అవకాశాలు కష్టమే అందుకే గ్లామర్ గేట్లు పూర్తిగా ఎత్తేసి తన అందాలతో అలరించేస్తుంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com